నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12


పరిగిలో ముస్తాబవుతున్న సభా వేదిక



## సారొస్తున్నారు..

**నేడు వికారాబాద్ జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి కేసీఆర్**

**తాండూరు, కొడంగల్, పరిగి నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు**

వికారాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నేడు వికారాబాద్ జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు, కొడంగల్, పరిగి నియోజకవర్గాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఉదయం 11 గంటలకు తాండూరుకు చేరుకోనున్న సీఎం కేసీఆర్ మొదటగా తాండూరు పట్టణంలోని విలేమూన్ గ్రౌండ్‌లో జరిగే సభకు హాజరవుతారు. అక్కడి నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు కోస్గి పట్టణంలో జరిగే సభకు హాజరై అనంతరం మహబూబ్‌నగర్‌లో జరిగే సభకు వెళ్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3 గంటలకు పరిగి పట్టణంలోని జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించే సభకు హాజరుకానున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, కోస్గిలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, పరిగిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు.


హాజరైన జనం


తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

## గులాబీ హోరు..

- హోరెత్తుతున్న బీఆర్ఎస్ ప్రచారం
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరుతున్న శ్రేణులు

లోపలి పేజీల్లో.. 6



## కాంగ్రెస్ వస్తే.. దిన దిన గండమే



3 గంటల కరెంటుతో పొలం పారక పంటలు ఎండిపోవడం ఖాయం

10 హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు, స్టార్టర్లు కాలిపోతాయ్

రైతుల కొంప ముంచేందుకు కుట్రలు

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలను కొని తెచ్చుకున్నట్లే నంటున్న జిల్లా రైతాంగం

ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామని అన్నదాతల శపథం

**పొరపాటున** కాంగ్రెస్ వస్తే రైతుల బతుకులు దిన దిన గండంగా మారనున్నాయి.. వ్యవసాయానికి 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్ల వంటి విధానాలతో రైతుల జీవితాలు ఆగం కానున్నాయి.. అత్తెసరు కరెంటు, 10 హెచ్‌పీ మోటర్ల కారణంగా తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు , స్టార్టర్లు కాలిపోయి ఆర్థికంగా నష్టపోతామని జిల్లా అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంటలకు సరిపడా నీరందక ఎండిపోయే ప్రమాదముందని, ఫలితంగా సాగు భూములన్నీ మళ్లీ బీడు భూములుగా మారే దుస్థితి వస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కొంప ముంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పూటకో ప్రకటన చేస్తున్నారన్నారు. ఆ పార్టీని నమ్మితే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనని, ఏదేమైనా మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటామని అన్నదాతలు చెబుతున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)

## భూ'మేత' కోసమే..

7

### భూములను కొల్లగొట్టేందుకే 'భూమాత'ను తెస్తామంటున్న కాంగ్రెస్

'ధరణి'ని తీసేస్తే పైరవీకారులదే రాజ్యం

మళ్లీ దోపిడీ వ్యవస్థను తెచ్చేందుకే కాంగ్రెస్ కుట్ర

కౌలుదారుల కాలమ్‌తో భూ వివాదాలు

రైతుల హక్కులను హరించేందుకు ప్లాన్

కాంగ్రెస్ కుట్రలను ఓటుతో తిప్పికొడుతామంటున్న అన్నదాతలు

కాంగ్రెస్ పార్టీ ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని చెబుతుండడంపై రైతులు భగ్గుమంటున్నారు. ముఖ్యంగా కౌలుదారుల కాలమ్‌ను తెస్తామని చెప్పి రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నదని మండిపడుతున్నారు. 'ధరణి'తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతోపాటు దళారుల బెడద, భూకబ్జాలకు అడ్డుకట్ట పడిందని, రికార్డుల నిర్వహణ కూడా పకడ్బందీగా జరుగుతున్నదంటున్నారు. ఇలాంటి ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ 'భూమాత' తెస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అది 'భూమాత' కాదని భూములను కొల్లగొట్టే భూ'మేత'గా వారు అభివర్ణిస్తున్నారు. ధరణిని రద్దు చేస్తే మళ్లీ డబుల్ రిజిస్ట్రేషన్లు, ఇష్టారాజ్యంగా రికార్డుల్లో మార్పులు, చేర్పులు వంటి సమస్యలు ఉత్పన్నమయ్యి మొదటికే మోసమొస్తుందని భయాందోళన చెందుతున్నారు. అంతేకాకుండా డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు వచ్చి మళ్లీ వీఆర్వోల పెత్తనం రానున్నదని, కౌలుదారుల కాలమ్‌తో వివాదాలు ఏర్పడి రోజూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందంటున్నారు. 'ధరణి'ని తీసేస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెబుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 21(నమస్తే తెలంగాణ)

